ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 311 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం19 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డు




## 24 గంటల్లో 2.5లక్షల ఏఐ ప్రతిజ్ఞలు

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026- ప్రపంచ రికార్డు సృష్టించిన భారత్-

## బాధ్యతాయుత కృత్రిమ మేధపై లక్షలాది మంది ప్రతిజ్ఞ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

దిల్లీలో ప్రతిష్ఠాత్మక ఏఐ సదస్సు జరుగుతున్న వేళ భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించింది. ఈ సదస్సు సందర్భంగా 24 గంటల్లోనే (ఫిబ్రవరి 16 -17) అత్యధికంగా 2,50,946 మంది ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలు చేయడంతో భారత్ పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డు పుటల్లోకి ఎక్కింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని బాధ్యతాయుతంగా వినియోగిస్తామంటూ అతిస్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రతిజ్ఞలు చేయడం విశేషం. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు జరుగుతున్న భారత్ మండపం వేదికగా ఈవివరాలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు సాక్షిగా దేశవ్యాప్తంగా 2.50 లక్షల మందికిపైగా భారతీయులు ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ రికార్డును ..మిగతా 2లో

# హరితమే తెలంగాణ ఇంధనం

## రాష్ట్రంలో భావి పురోగతి అంతా గ్రీన్ ఎనర్జీతోనే..2034 నాటికి నెట్‌జీరో నగరంగా హైదరాబాద్

## కోర్ అర్బన్ నుంచి పరిశ్రమల తరలింపు..నగరమంతటా కాలుష్య నివారణకు చర్యలు

## బయి 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో రానున్న ఐదేళ్లలో పరిశ్రమలు ఉండబోవని వెల్లడించారు. హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని, తెలంగాణలో దానికే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంబయిలోని బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పులు, కొవిడ్ వంటి వాటిని వాతావరణ ఎమర్జెన్సీగా ఆయన అభివర్ణించారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గిస్తూ, సురక్షితంగా, వేగంగా అభివృద్ధి చెందే మెట్రోపాలిటన్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలిభారత నగరంగా హైదరాబాద్ నిలవనుందని చెప్పారు. బొగ్గు వంటి సంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీవైపు మారడమే తమ ప్రధాన లక్ష్యమని.. కాలుష్య నియంత్రణ, పునర్వినియోగం, స్థిరశక్తి ఉత్పత్తి విధానాలపై నిరంతర పరిశోధనలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...

"గ్లోబల్ సాఫ్ట్‌వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ప్రధాన కేంద్రంగా గుర్తించాయి. అందుకే ప్రపంచంలోనే అత్యధిక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) మన దేశంలో ఉన్నాయి. సాంకేతిక పురోగతిలో తయారీ రంగం ఎక్కువ అవకాశాలు



కోల్పోయింది. కరోనా అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారింది. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయి. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయి. వ్యూహాత్మక అభివృద్ధిలో భాగంగా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించాం. హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రాంతం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)గా ఉంటుంది.

ఓఆర్ఆర్ నుంచి.. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా ప్రకటించి దీన్ని తయారీ రంగానికి కేటాయించాం. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనాకు ప్రత్యామ్నాయంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ అభివృద్ధి అంతా గ్రీన్ ఎనర్జీ ..మిగతా 2లో



# పేదలకు చౌకగా ఔషధాలు

## ఆ లక్ష్యంతోనే పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట

## 2030 నాటికి రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం భారీగా విస్తరణ

## బయో ఆసియా సదస్సు ముగింపు వేదికపై మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

"ఏఐ, డేటా సెంటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. తక్కువ ఖర్చుతో ఔషధాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నాం. తద్వారా నిరుపేదలకు చౌకగా ప్రాణాధార మందులను అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే జీవశాస్త్ర రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్నాం" అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. "ప్రతి పౌరుడి ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించడం, రాష్ట్రస్థాయి బయోబ్యాంక్ ఏర్పాటు, గ్రామాల వరకూ ఫైబర్ కనెక్టివిటీ కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నాం. ఫలితంగా దూరప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా నగర వైద్యులను తక్షణమే సంప్రదించగలిగేలా డిజిటల్ హెల్త్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన 'బయో ఆసియా 2026' 23వ అంతర్జాతీయ సదస్సు ..మిగతా 2లో



# విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం

2

## దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

## ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# రాజ్యసభకు మోగిన నగారా

## 10 రాష్ట్రాల్లో 37 స్థానాలకు షెడ్యూల్.. మార్చి 16న పోలింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజ్యసభ ఎన్నికలకు నగారా మోగింది. త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ బుధవారం విడుదల అయింది. తెలంగాణ నుంచి 2 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించ నున్నారు. మొత్తం 10 రాష్ట్రాల్లో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న ఈ రాజ్యసభ ఖాళీ కానున్న స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. పది రాష్ట్రాల్లో మొత్తం 37 రాజ్యసభ ..మిగతా 2లో





# బాల్క సుమన్ అరెస్ట్

**మంచిర్యాల, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

మంచిర్యాల జిల్లా భారాస అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఉద్రిక్తతల నడుమ బుధవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు. క్యాతనపల్లి పురపాలిక కౌన్సిల్ ఎన్నిక నేపథ్యంలో మంగళవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్‌పై దాడి...ఈ సందర్భంగా జరిగిన అల్లర్లలో కానిస్టేబుల్ రాకేశ్, కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ పాటు పలువురు గాయపడ్డారని దేవాపూర్ ఎస్ఐ గంగారం, క్యాతనపల్లికి కాంగ్రెస్ నాయకుడు గోపు రాజం రామకృష్ణాపూర్‌లు సుమన్ తదితరులపై పోలీసులకు ..మిగతా 2లో

# హరితమే తెలంగాణ ఇంధనం

మొదటి పేజీ తరువాయి...

ఆధారంగానే కొనసాగుతుంది.

**విద్యుత్తు డిమాండ్ 19 వేల మెగావాట్లు**

రాష్ట్రంలో సగటు విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్తు వినియోగమవుతోంది. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 17,162 మె.వా. ఉంటే.. ఈ ఏడాది 19 వేలకు పెరుగుతుందని అంచనా. 2034 నాటికి గరిష్ఠ డిమాండ్ 34 వేల మెగావాట్లకు చేరుతుంది. ప్రస్తుతం రాష్ట్ర విద్యుదుత్పత్తిలో దాదాపు 25 శాతం గ్రీన్ ఎనర్జీ నుంచి వస్తోంది. తయారీ జోన్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పరిశ్రమలు, డేటా సెంటర్లు గ్రీన్‌ఎనర్జీని కోరుకుంటున్నాయి. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థలోని వనరుల్లో హరిత ఇంధనమే ప్రధానంగా ఉంటుంది.

రాష్ట్రంలోని మూడు జోన్లలోనూ కాలుష్య నివారణకు తోడ్పడేలా.. పర్యావరణహిత విధానాలు అవలంబిస్తాం. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ)పై పన్నులు తొలగించాం. పెట్టుబడుల కోసం ముందుకు వచ్చిన ఈవీ తయారీ సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను



పర్యావరణహితంగా మార్చేందుకు 2 లక్షలకు పైగా ఆటోరిక్షాలను రెట్రోఫిట్ చేస్తున్నాం. ఆర్టీసీలో 3,500కి పైగా విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నాం. హైదరాబాద్ మెట్రోరైల్ మార్గాన్ని ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే చర్యలు కొనసాగుతున్నాయి. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలు రూపొందించాం. హైడ్రాలో పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. ఈ సదస్సులో నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ సుమన్ బెరీ, కెన్యా ఎంపీ చారిటీ కతంబీ చెప్‌క్వోనీ, స్వనీతి ఇనీషియేటివ్ సీఈవో రిత్విక భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ నేతలకు ప్రధాని విందులో సీఎం**

దిల్లీలోని భారతమండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో పాల్గొనడానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన వివిధ దేశాల ప్రభుత్వ నేతలు, కార్పొరేట్ దిగ్గజాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం రాత్రి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇందుకోసం ఆయన ముంబయి నుంచి బుధవారం సాయంత్రం దిల్లీకి వచ్చారు. అంతకుముందు ఆయన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆహ్వానం మేరకు ముంబయి వెళ్లి క్లైమేట్ వీక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్దతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అధ్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉ ండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అ÷-దదెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ ప్రక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీప, ళీళీళీ, హైదరాబాద్- విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బ్జడెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమీషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



గణపతి ఆలయంలో పూజలు

# గుండ్లగడ్డ కిష్ట బావి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం పూజలు

జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం ): జనగాం పట్టణంలో గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద బుధవారం గణేశునికి అభిషేకం నూతన వస్త్రాలు పూలమాలలు తో ప్రత్యేక పూజలు చేసిన వడ్నాల లింగమూర్తి విశాల దంపతులు ప్రత్యేక పూజలతో అయ్యగారు ముంతోజు శ్రీనివాస చార్యులు వార్డ్ ప్రముఖులు పెద్దలు మహిళలు పిల్లలు ఆలయం వద్దకు విచ్చేసి స్వామివారికి తీర్థ ప్రసాదాలతో దీప ధూప నైవేద్యాలతో స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. వార్డు భక్తులు మాట్లాడుతూ గుండ్ల గడ్డ కిష్ట బాయ్ అంటే చాలా మహిమగల దేవుడు కోరిన కోరికలు నెరవేర్చే వారు, అంతే కాకుండా నిత్య పూజలలో పాల్గొంటే విజయాలు జరుగుతున్నాయి అని తెలిపారు ,

# రాజ్యసభకు మోగిన నగారా

మొదటి పేజీ తరువాయి...

ఎంపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రక్రియ మొదలైంది. ఏప్రిల్ 9కి తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్‌రెడ్డి, అభిషేక్ సింఘ్వీల రాజ్యసభ పదవీ కాలం పూర్తి కానుంది. తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, బిహార్‌లో అయిదుగురు, ఒడిశాలో నలుగురు, అస్సాంలో ముగ్గురు, చత్తీస్‌ఘఢ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రాజ్యసభ సీటు ఖాళీ కాబోతున్నాయి. రాజ్యసభ నిరంతర సభ కాగా, అందులో 37 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుందని తెలిసిందే. ఈ ఖాళీల భర్తీకి సంబంధించి ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 26న ఈసీ విడుదల చేయనుంది. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకునే వీలుంటుంది. షెడ్యూల్ ప్రకారం మార్చి 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ప్రక్రియ విజేతను ప్రకటిస్తారు.

# బాల్క సుమన్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...



ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. క్యాతనపల్లిలోని సుమన్ ఇంటికి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో మందమర్రి సీఐ రమేశ్ చేరుకొని నోటీసులు అందజేశారు. ఆయనను అదుపులోకి తీసుకునే క్రమంలో భారాస శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశాయి. పోలీసులు సుమన్‌ను బలవంతంగా చేతులపై మోసుకెళ్లారు. సుమన్‌ను అరెస్ట్ చేసి చేసి వైద్య పరీక్షల నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కోర్టుకు తీసుకెళ్తున్న సమయంలో భారాస శ్రేణులు ఆందోళన చేపట్టారు. మంచిర్యాల కోర్టులో గంటకు పైగా వాదనలు జరిగాయి. బాల్క సుమన్(ఏ1), మూల రాజిరెడ్డి(ఏ2), దోమకొండ అనిల్(ఏ4), రామిడి లక్ష్మీకాంత్(ఏ8)సహా నలుగురికి ప్రిన్సిపల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి జి.కవిత 14రోజుల రిమాండ్ విధించారు. ఈ కేసుల్లో మరో ఐదుగురు పరారీలో ఉన్నారు.

# వైభవంగా అగ్నిగుండాలు

## శ్రీసోమేశ్వరాలయంలో ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు



**పాలకుర్తి, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం)**

శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మహాశివ రాత్రి జాతర బ్రహ్మోత్సవాలు బుధవారం అగ్నిగుం డాలు, మహాఅన్నపూజ, పూర్ణహుతితో ముగిింది. చివరి రోజు ఆలయంలోని మెట్ల ఎదురుగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న నేతృత్వంలో తెల్లవారు జామున 4.30 గంటలకు స్వామివార్లను పల్లకిలో వాహనకారులు, భక్తులు పెద్ద ఎత్తున అగ్నిగుండంలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం జరిగిన పూర్ణ హుతి, స్వామివారికి 25 కేజీల పెరుగన్నంతో అర్చకుడు దేవగిరి శ్యామ్ శర్మ మహాఅన్నపూజ నిర్వహించారు. అగ్నిగుండం వద్ద ఎలాంటి సంఘటలను జరగకుండా దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు



బందోబస్తు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ దేవగిరి అనిల్ కుమార్, మత్తగంజం నాగరాజు, సిబ్బంది, ముంజ రాములు, ఓం ప్రకాష్, రమేష్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డు

మొదటి పేజీ తరువాయి...

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత ప్రవీణ్ పటేల్ అధికారికంగా ధ్రువీకరించారు.

**ప్రతిజ్ఞలన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు**

ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞల కార్యక్రమాన్ని నిర్వహించామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇంటెల్ ఇండియా కంపెనీతో కలిసి ఫిబ్రవరి 16న ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా నైతికంగా, సమ్మిళితంగా, బాధ్యతాయుతంగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తామనే ప్రతిజ్ఞను లక్షలాది మంది భారతీయులు చేశారన్నారు. ఈ ప్రతిజ్ఞలన్నీ ఏఐ ప్లెడ్జ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లో నమోదయ్యాయని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ, బాధ్యతాయుత వ్యవహార శైలి, పారదర్శకత, సందర్భోచిత ప్రశ్నలను అడగడం ద్వారా తప్పుడు సమాచారంపై పోరాటం చేయడం, విశ్వసనీయ, మానవ కేంద్రిత ఏఐ వ్యవస్థను అందుబాటులోకి తేవాలనే భారతదేశ విజన్‌కు అండగా నిలవడం వంటి అంశాలపై ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించారని తెలిపారు. ఈ ప్రతిజ్ఞలు చేసిన వారందరికీ డిజిటల్ బ్యాడ్జీలను, ఏఐ స్కిల్స్ లెర్నింగ్ కోర్సులను మంజూరు చేశారని చెప్పారు.

**మోదీ విజన్**

"ప్రధాని మోదీ విజన్‌లో భాగంగానే ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞల కార్యక్రమాన్ని నిర్వహించాం. ఇందులో భాగంగా కాలేజీలు, బోధనా సిబ్బంది, విద్యార్థుల దాకా మేం చేరాం. వారందరితో ప్రతిజ్ఞలు చేయించాం. ఏఐ టూల్స్‌ను సమాజ శ్రేయస్సు కోసమే వినియోగిస్తామంటూ అందరూ ప్రతిజ్ఞలు చేశారు. టెక్నాలజీ మన జీవితాలను మెరుగుపర్చాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు. అయితే దాన్ని బాధ్యతాయుతంగా వాడాల్సిన బాధ్యత మనపైనే ఉంది. ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలు చేసిన వాళ్లను ప్రతి ఒక్కరు అభినందించాలి. ఇది మనదేశం గర్వించే విషయం. ఏఐను బాధ్యతాయుతంగా వినియోగించేందుకు ఇండియా సిద్ధమైంది" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

**'5వేల మందితోనే ప్రతిజ్ఞలు చేయించాలనుకున్నాం'**

"5వేల మందితో ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలను చేయించాలని తొలుత మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. కానీ ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. దీంతో ప్రతిజ్ఞలు చేసిన వారి సంఖ్య లక్షలకు చేరింది. మన దేశ ప్రజలకు ఏఐపై పెరుగుతున్న అవగాహనకు ఇదొక నిదర్శనం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**అమెరికాకు భారత్ కీలక భాగస్వామి**

దేశ పౌరుల కోసం ఏఐ టూల్స్‌ను అభివృద్ధి చేసేందుకు అమెరికా ఆవిష్కరణలను భారత్ ఉపయోగించుకోవచ్చని వైట్‌హౌస్ ఏఐ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్ అన్నారు. ఈ విషయంలో భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

ఏఐ, సెమీ కండక్టర్ల విభాగాల్లో అంతర్జాతీయ సప్లై చైన్లను దక్కించుకునేందుకు భారత్‌ను కీలక భాగస్వామిగా అమెరికా పరిగణిస్తోందని ఆయన పేర్కొన్నారు. దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు శ్రీరామ్ క్రిష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ సెషన్‌లో ప్రసంగిస్తూ పైవ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్ సమాచారాన్ని క్లాస్‌రూంల వరకు తీసుకెళ్లేలా భారత్‌లో ఎడ్యుకేషన్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆరోగ్య సంరక్షణ విభాగంలోనూ ఏఐను వినియోగించొచ్చు అన్నారు. ఏఐ విభాగంలోని టాప్ కంపెనీలన్నీ అమెరికాలోనే ఉన్నాయని, వాటిలో భారీ పెట్టుబడులను పెట్టారని శ్రీరామ్ క్రిష్ణన్ తెలిపారు. ఈ పెట్టుబడుల ఫలితంగా రాబోయే కొన్ని నెలల్లో అధునాతన జీపీయూలు, ఏఐ చిప్‌లు, టీపీయూలు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటన్నింటిని భారత ప్రజల జీవన నాణ్యతను పెంచేందుకు ఉపయోగించాలని పేర్కొన్నారు.

### నేడు రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్, గగన్ పహాడ్, మైలర్‌దేవ్‌లలో

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం గురువారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు .సెక్షన్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు హైదర్‌గూడ (ఉప్పర్‌పల్లి) ఫీడర్ లో హైదర్‌గూడలో నిర్వహణ పనులు జరుగుతాయి. అందుకోసం ఎర్రబోడ ఆలయ ప్రాంతం, వెంకటేశ్వర కాలనీ, ఎర్రబోడ, ప్రకాష్ నగర్, సాయి భవాని కాలనీ, నలంద నగర్, ఉప్పర్‌పల్లి, మారుతి ఎన్‌క్లేవ్, చైతన్య విల్లాలు పరిసర ప్రాంతాలు,

గురువారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఆర్టిఏ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉప్పర్‌పల్లి, 94 బస్ స్టాప్, రెడ్డి బస్తీ, గాంధీనగర్, ఎడిపై స్కూల్ లేన్, సాయి భవానీ ఆలయం, పాత ఆర్టిఏ కార్యాలయం, ప్రధాన రోడ్డు ,చుట్టుపక్కల ప్రాంతాల లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఇయంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం

ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు లి ధాత్రి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీనివాసం ఎన్‌క్లేవ్, ఓం నగర్, ధాత్రి ఎన్‌క్లేవ్, ఆనంద్ నగర్, శ్రీనివాసం ఎన్‌క్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాలు మొదలైన వాటిలో విద్యుత్ సరఫరా



నిలిపివేయబడుతుందని ఎ. మల్లేష్ రాజ్ తెలిపారు

**హిమాయత్‌సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటం , ఇతర నిర్వహణ కోసం10:00 గంటల నుండి. 13:00 గంటల వరకు కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో ఇండస్ వ్యాలీ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివానగర్ రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి, గంధంగూడ గృహాలు, మధ్యాహ్నం 14:00 గంటల నుండి. నుండి 17:00 గంటల వరకు

**కేకే నగర్ ఫీడర్,**

ప్రభావిత ప్రాంతాలు: సాయి బాలాజీ నగర్, ఫీల్ గుడ్ హోమ్స్, కేకే-2, కేకే-4. విఘ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, గ్రీన్ ఫామ్ కాలనీ, కార్వెల్ హోమ్స్, గంధంగూడ గ్రామం, శ్రీనివాస కాలనీ, తిరుమల హిల్స్ కాలనీ మొదలైన ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఏ రమేష్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాల్లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. మీనా కెమికల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు పుకత్‌నగర్, డ్రీమ్ మోనార్క్, డ్రీమ్ అవెన్యూ మొదలైన ప్రాంతాలు, మధ్యాహ్నం 14:00 గంటల నుండి. 17:00 గంటల వరకు శాతం రాయ్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో శాతం రాయ్ పారిశ్రామిక ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**మైలర్ దేవ్ పల్లెలో...**

మైలార్దేవపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో నిర్వహణ పనుల కోసం మైలార్దేవ్పల్లి గ్రామ ఫీడర్ , బ్రూదావన్ కాలనీ ఫీడర్‌పై ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మైలార్ దేవ్ పల్లి గ్రామం, ప్రగతి కాలనీ, మొఘల్ కాలనీ, బ్రూదావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో సరఫరా లో స్వల్ప అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సరఫరాల్లో ఉన్న అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.




క్రీడాకారులను అభినందిస్తున్న డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

## ఐసీఏఆర్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్‌లో రాణించిన ఐఐఆర్ఆర్ ఉద్యోగులు

**బుద్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం) :**

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ క్లబ్ లో జరిగిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ -2026 లో రాజేంద్రనగర్ లోని భారత జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ఉద్యోగులు పలు పోటీలలో విజయం సాదించారు. టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, క్యారమ్స్ ఐఐఆర్ఆర్ కు చెందిన ప్రతిభ కనబరిచి విజయం సాదించారు. వారిని బుధవారం ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం అభినందించారు.



డాక్టర్ ఎం గోవర్ధన్

## ప్రొఫెసర్ జయశంకర్ వర్శిటీలో మూడు రోజుల పాటు యువజనోత్సవాలు

**బుద్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు యూత్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. వివరాలను బుధవారం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్ వెల్లడించారు. సాంస్కృతిక, సృజనాత్మక, విద్యాపరమైన పలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కల్చరల్ కార్యక్రమాలు, క్రియేటివ్ ఆర్ట్స్, ఎగ్జిబిషన్, అగ్రి బిజినెస్ ఐడియాస్, అగ్రిటెక్ కాంపిటెన్స్ చాలెంజ్, గ్రీన్ టెక్ విజిట్స్, స్పెల్బీ పోటీలు, కేస్ స్టడీ ప్రజెంటేషన్స్ వంటి విభిన్న కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్ర పరిధిలోని 13 వ్యవసాయ కళాశాలలు, అనుభంద కళాశాలల నుంచి 280 మంది విద్యార్థులు ఈ యువజోనత్సవాలలో పాల్గొంటారన్నారు. మొత్తం 13 విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభ ను ప్రదర్శించనున్నారన్నారు. యువత లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్ తెలిపారు.




మీసాల బ్రదర్స్

## సీపీఐలో మీసాల బ్రదర్స్

**బుద్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ మండల సీపీఐ పార్టీలో మీసాల బ్రదర్స్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచి పలువురిని ఆకట్టుకుంటున్నారు. సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి, దివంగత జె నాగమల్లయ్య గౌడ్ ముగ్గురు కుమారులు తండ్రి బాటలోనే నడుస్తున్నారు. తమ తండ్రి జె నాగమల్లయ్య గౌడ్ బ్రతికున్నప్పుడు సీపీఐ పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శిగా పనిచేశారు. ఆయన అప్పట్లో పొడవాటి మీసాలు పెంచేవారు. అదే బాటలో ఆయన ముగ్గురు కుమారులున్నారు. జె నాగమల్లయ్య గౌడ్ చిన్న కుమారుడైన జె ఆనంద్ గౌడ్ సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. మరో కుమారుడు జై విజయానందం గౌడ్ రాజేంద్రనగర్ మండల సీపీఐ సహయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇంకొక కుమారుడు జె సదానందంగౌడ్ మైలార్ దేవుపల్లి డివిజన్ సీపీఐ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ ముగ్గురు ఒకే రకంగా పొడవాటి మీసాలను పెంచి ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తున్నారు

## మునిసిపల్ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డికి మాతృ వియోగం

**బుద్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**



వనంపల్లి జంగమ్మ

రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి, తెలంగాణ మునిసిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాటేదాన్ నివాసి వనంపల్లి జైపాల్ రెడ్డి తల్లి వనంపల్లి జంగమ్మ (80) బుధవారం సాయంత్రం మరణించారు. ఈ నెల 12న వనంపల్లి జంగమ్మ తమ స్వగ్రామమైన భల్లాన్ పల్లి లోని నివాసం లో వంట చేస్తుండగా, మంటలంటుకున్నాయి. ఈ సంఘటన లో తీవ్ర కాలిన గాయాలైన జంగమ్మ మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సాయంత్రం మరణించారు. ఆమె అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా, తాడురు మండలం, భల్లాన్ పల్లి గ్రామంలో జరుగుతాయని కుమారుడు వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు.

## మెట్‌పల్లి మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన మైలారపు లింబాద్రి సన్మానం

**మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రభత ఉదయం)**

మెట్ పల్లి ఆరో వార్డు సాజిద్ , వాజిద్ మెట్టుపల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ నూతనంగా ఎన్నికైన మైలారపు లింబాద్రి ని మర్యాదపూర్వకంగా భవనంలో వారిని ఘనంగా శాలువతో సన్మానం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ... మీ అందరి సహకారంతో మున్సిపల్ చైర్మన్ గా నియమితుల కావడం సంతోషకరమని మీకు ఏ సహాయం కావాలన్నా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని మీకు ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తానని అలాగే పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు



## దుకాణంలో పనిచేసే వ్యక్తి సెల్‌ఫోన్‌లో నుంచి దుకాణానికి సంబంధించిన డాటా తీసే విషయంలో గొడవ

**బుద్వేల్, ఫిబ్రవరి 19 (ప్రభాత ఉదయం) :**

తమ దుకాణంలో పనిచేసి మానేసిన యువకుని సెల్ పోన్ నుంచి దుకాణం అడ్రస్ పై ఉన్న గూగుల్ పే, ఫోన్ పే వివరాలను డిలిట్ చేసే విషయంలో జరిగిన గొడవ పెద్దదైంది. శాస్త్రీపురం లో మంగళవారం రాత్రి జరిగిన ఈ సంఘటన వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వెల్లడించారు.శాస్త్రీపురం కు చెందిన గౌస్ అనే వ్యక్తికి స్థానికంగా ఇబ్రహీం ఎలక్ట్రికల్ దుకాణం ఉంది. అందులో రెండు సంవత్సరాల నుంచి బీకే పురం కు చెందిన ఆరీఫ్ పనిచేస్తున్నాడు. ఈ నెల 10వ తేదీన ఆరీఫ్ ఎలక్ట్రికల్ దుకాణంలో పనిమానేశాడు. అతను పనిచేస్తున్న సమయంలో దుకాణం కు సంబందించిన గూగుల్ పే, ఫోన్ పే వివరాలు ఆరీఫ్ ఫోన్ లో ఉండేవని వాటిని తొలగించడానికి దుకాణ యజమాని గౌస్, అతని కుమారుడు అల్తాఫ్ లు మంగళవారం ఆరీఫ్ ను శాస్త్రీపురం లో గల దుకాణం వద్దకు పిలిపించారు.ఆరీఫ్ తో పాటు అతని స్నేహితుడు పర్దీన్ అక్కడికి రాగా ఫర్దీన్ ను గౌస్ కుమారుడు అల్తాప్ గాయపరిచాడు. ఆగ్రహం చెందిన ఫర్దీన్ తమ స్నేహితులైన ముజామీ, అబ్దుల్ రెహాన్, మరి కొందరికి విషయాన్ని చెప్పడంతో వారు బీకే పురం నుంచి మోటారు సైకిళ్లపై శాస్త్రీపురం కు వచ్చారు. అక్కడఅప్పటికే వేచి ఉన్న దుకాణ యజమాని గౌస్, అతని కుమారుడు అల్తాప్, వారి స్నేహితులు ఖదీర్,కాలేద్ లతో పాటు మరి కొందరు మోటారు సైకిళ్లపై వచ్చిన ముజామీ, అబ్దుల్ రెహాన్ లపై దాడిచేశారు. ఈ దాడి లో ఫరీన్, ముజామీ లకు రక్త గాయాలైనాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికితరలించారు. ఫర్దన్ ముజామీ, ఆరీప్ ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లిపోలీసులు ఎలక్ట్రికల్ దుకాణం యజమాని గౌస్, అతని కుమారుడు అల్తాఫ్, వారి స్నేహితులు ఖదీర్, కాలేద్ లతో పాటు మరి కొందరిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు.

# దళిత మహిళ కౌన్సిలర్‌పై దాడీ చేసిన వారిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేయాలి

## అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికల బల పరీక్షల్లో కౌన్సిల్ హాల్ లో 8వ వార్డ్ కౌన్సిలర్ దళిత మహిళా సంధుపట్ల మంజుల ను ఓటు హక్కు వినియోగించకుండా అడ్డుపడి ఒక దళిత మహిళ అని కూడా చూడకుండా దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చెంచారపు కరుణాకర్ రెడ్డి, మారబోయిన పాండులను ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జనగామ దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఊడుగుల కిష్టయ్య పానుగంటి సువార్త ప్రవీణ్, సజ్జ దుర్గప్రసాద్ మాట్లాడుతూ ఒక దళిత మహిళ




అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న దళిత సంఘాలు

మీద చైర్మన్ ఎన్నిక అవుతున్న లైవ్ కార్యక్రమం లో దాడి చేసిన కూడ ఇంతవరకు వాళ్ళను పోలీస్ లు అరెస్ట్ చేయకపోవడం చాలా సిగ్గు చేటని అన్నారు, పిర్యాదు చేసిన కూడా పోలీస్ లు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ, నిందితులను ఇప్పటి వరకు అరెస్ట్ చేయక పోవడం బాధాకరం అన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపకపోతే నేటి నుండి జనగామ లో దళితసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో లు, నిరాహార దీక్షలు చేపట్టి, ఎస్సి , ఎస్టీ కమిషన్ లో పిర్యాదు చేస్తామని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పసుల ఏబెల్, గద్దల నర్సింగరావు, కన్నారపు పరుశరాములు, మల్లిగారి రాజు, వాంకుడోత్ అనిత, తిప్పారపు విజయ్, ఊడుగుల సాగర్, కందుకూరి ప్రభాకర్, తాళ్లపల్లి సురేష్, బొట్ల శంకర్, తిప్పారపు అనిల్, తోట సునీల్, కొమ్ము రాజు, బక్క సునీల్, గద్ద సాయికుమార్, గుజ్జిక రాజు, ఇరుగు యాకన్న , వివిధ కుల సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

## ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరు:

### సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం) :**

సాదారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ మండల సీపీఐ కార్యాలయంలో బుధవారం సీపీఐ రాజేంద్రనగర్ మం డల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో మూడవ సారి అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, యువత రోడ్లపై తిరుగుతున్నారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అని ఎన్నికల వాగ్దానం చేసిన బీజేపీ ఆ హామిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఈ దేశంలో ఉన్న సంపదను వెతికి తీస్తామని, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతా లో రూ. 15లక్షలు జమా చేస్తామని చెప్పి ఆ హామీ నెరవేర్చడం లో వైఫల్యం చెందారన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీల కు దోచిపెడుతున్నారన్నారు. దేశంలో సెక్యులర్ పార్టీ గా ఉన్న కాంగ్రెస్ తో సీపీఐ కలసి పనిచేస్తుందని, అయితే అది ఎన్నికల సమయం వరకే అని గుర్తు చేశారు. రైతు బంధు పథకం అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, అబ్దుల్లాపూర్ మెట్, కిస్మత్పూర్ తదితర ప్రాంతాలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను అమలు చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు రామస్వామి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఎ రియాజ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, మహిళా సమాఖ్య కార్యదర్శి కన్యగారి లక్ష్మీ, రాజేంద్రనగర్ మండల ఏఐటీయుసీ కార్యదర్శి సయ్యద్ సలీం, కార్యదర్శి సయ్యద్ ఖాజా, రాజేద్రనగర్ మ ండల సహయ కార్యదర్శి జె విజయానంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద్ గౌడ్, మహిళా సమాఖ్య నాయకురాలు మునేశ్వరీ, వాణి, మౌనిక, డి రాంచందర్, గంగారామ్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో విజయోత్సవ ర్యాలీ

## కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు... ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి బ్రదర్స్

**కోరుట్ల ,ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది మున్సిపల్ చేర్మెన్ గా ఎన్నికైన తిరుమల వసంత - గంగాధర్ కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించగా ఇట్టి ర్యాలీకి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేశారు.ముందుగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల ఆవరణలో గల స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్ కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హోటల్ నుండి తిరిగి కొత్త బస్టాండ్ వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్త బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అలాగే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని అందులో



భాగంగానే కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా తిరుమల వసంత గంగాధర్ ను నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు.రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసి కౌన్సిలర్ల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకు జువ్వాడి నర్సింగ్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని కావున ప్రతి ఒక్కరు కూడా పార్టీ కోసం కృషి చేయాలని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు జువ్వాడి కృష్ణా రావు ల తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్. షాహిద్ ఉల్ అహ్మద్ కౌన్సిలర్లు. శీలం జయలక్ష్మి వేణుగోపాల్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్. దాసరి సునీత రాజశేఖర్. ఎడ్ల జలజ.రమేష్ రెంజర్ల కళ్యాణి తెడ్డు శ్రీజ విజయ్. ఉమేరా కౌసర్ వాసిద్ సనా సుల్తానా రిజ్వాన్. మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి. చిట్యాల లక్ష్మీనారాయణ.తోట గంగాధర్.వాసీద్. మోర్తాడ్ లక్ష్మీనారాయణ.తోట గంగాధర్ అబ్దుల్ రహీం.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## అనుమానాస్పద కార్యకలాపాలు చేపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

### బాలానగర్ జోన్ డీసీపీ రీతిరాజ్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**

రంజాన్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాలనగర్ జోన్ డీసీపీ రీతిరాజ్ అన్నారు. రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని కూకట్‌పల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే వి సుబ్బారావు ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు, యువతతో నిర్వహించిన సమావేశానికి బాలానగర్ డీసీపీ రితి రాజ్ ఐపీస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పవిత్ర మాసంలో మత సామరస్యం, శాంతి, పరస్పర సహకారాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను డీసీపీ రితి రాజ్ నొక్కిచెప్పారు. ప్రార్థనలు, రంజాన్ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో పోలీసులకు పూర్తి మద్దతు ఇవ్వాలని సమాజ సభ్యులను కూడా అభ్యర్థించారు. మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతా ఏర్పాట్లు, గరిష్ట ప్రార్థన సమయాల్లో ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతలను కాపాడటం గురించి చర్చలు జరిగాయి. పెద్దలు, యువత పోలీసులకు తమ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కూకట్‌పల్లి పోలీసులు తీసుకున్న చురుకైన చొరవను అభినందించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేయకుండా ఉండాలని, ట్రాఫిక్, భద్రతా మార్గదర్శకాలను పాటించాలని డీసీపీ రితిరాజ్ ప్రజలకు సూచించారు.



# పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

**గద్వాల, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**

ఎంఎస్ ఎంఈ, డీఎఫ్ఓ ఆధ్వర్యం లో బుధవారం గద్వాల అక్షయ గ్రాండ్ బంకెట్ హాల్ లో పీఎం విశ్వ కర్మ లబ్ధిదారులకు డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక అక్షరాస్యత మీద ఆగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా జిఎం డిఐసి రామలింగేశ్వర గౌడ్ ఎమ్మెస్ ఎం ఇ స్కీమ్స్, ఇతర ప్రభుత్వ స్కీమ్స్ గురించి వివరించడం జరిగింది. ప్రోగ్రామ్ లో రామలింగేశ్వర గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారి అక్బర్ భాష , సజ్జన్ సీనియర్ మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్, బ్యాంక్ ఎల్డీఎం శ్రీనివాస్ రావు, నుసిత, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్, శ్రీనివాస్ అడిషనల్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, డి ఎం శ్రీనివాస్ నాయక్ ఆర్ సి టి, గురుస్వామి, రాజేశ్ యాదవ్ అసిస్టెంట్ డైరెక్టర్ లు ఎమ్మెస్ ఎం ఇ డీఎఫ్ఓ,హైద్రాబాద్, ఆనిమి రెడ్డి, పీఎం విశ్వ కర్మ మేనేజర్,వినీత్ పీఎం వి కన్సల్టెంట్, దయాకర్ ఈ డి సి మేనేజర్, శ్యామల ఈ డి సి అసిస్టెంట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి ఇష్టం లేదని యువతి ఆత్మహత్య

**కేటిదొడ్డి, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం)**



పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేటిదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి మహేశ్వరీ కూతురు స్నేహ(19) ను కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తో పెళ్లి నిశ్చయమైంది. ఈ పెళ్లి ఇష్టం లేదని మనోవేధనకు గురై బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి మహేశ్వరి ఇంటి తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య కు చేసుకున్నట్లు కనిపించడంతో. వెంటనే స్నేహను రాయచూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేటిదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగ కేటిదొడ్డి గ్రామాని కి చెందిన ఓ వ్యక్తితో ఈర్లబండకు చెందిన తేజశ్రీ అనే మహిళతో గతంలోనే వివాహమైంది అని, గత సంవత్సరం పుట్టింటికి పంపడం లేదని మనస్తాపం చెందిన ఆ మహిళ యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల ఆ యువకుడికి చింతలకుంటకు చెందిన స్నేహతో రెండో పెళ్లి చేయడానికి పెద్దలు అంగీకరించినట్లు మరో కొద్ది రోజుల్లో వారి వివాహం జరుగనున్నట్లు సమాచారం. దీనిపై కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులును వివరణ కోరగా యువతి ఆత్మహత్యకు పాల్పడింది వాస్తవమే నని, అందుకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.



# కౌన్సిలర్‌గా గెలిచిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( ప్రభాత ఉదయం )**

మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు

**పాలకుర్తి(దేవరుప్పుల), ఫిబ్రవరి 18( ప్రభాత ఉదయం)**

జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకు న్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,కామరెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, మండల నాయకులు సుడిగెల హనుమంతు,కారుపోతుల బిక్షపతి,తోటకూరి కిష్టయ్య, అనంతోజుకృష్ణమూర్తి, చిలుపురం సోమయ్య,దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, కారుపోతుల యాదగిరి,భాషిపాక అబ్బయ్య,మరాఠి కృష్ణ, మరాఠి కొండయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ అధ్యక్షులుగా చంద్రశేఖర్

**పాలకుర్తి, ఫిబ్రవరి18(ప్రభాత ఉదయం)**

పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రోజు మండల పంచాయతీ కార్యదర్శులందరు జిల్లా కార్యదర్శుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేంకటేశ్వరచారి ఆధ్వర్యంలో సమావేశం చేసుకుని, టీఎన్జీవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు బక్క మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు యుగంధర్ ల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శుల మండల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా అయ్యంగారిపల్లి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సారయ్య , కోశాధికారిగా కేమిడి లింగయ్య,గౌరవ అధ్యక్షు లుగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రేనా ,ఎర్రం రమేష్, యూసఫ్ పాషా జాయింట్ సెక్రటరీగా భానుప్రియ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ప్రియాంక,పబ్లిసిటీసెక్రెటరీగా గణేష్, కల్చరల్ సెక్రెటరీగా నవీన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయతీకార్యదర్శిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపిడిఓ వేదవతి, ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి సమావేశంలో జిల్లాఫోరం ఉపాధ్యక్షులు సతీష్, పర్శరాములు, సంతోష్, వేణుమాధవ్,శిరీష,మంజుల, మండల కార్యదర్శులందరూ పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలి

## అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం):**

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారినపడకుండా ఉండవచ్చని జిహెచ్ఎంసి అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో జరుగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు డిఇ వెంకటరమణ,ఎస్డబ్ల్యూ ఏఈ తిరుమలేష్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి రఘునందన్ రావు దిష్టి బొమ్మ దగ్ధానికి యత్నం

## మెదక్ హైవే పై బిసి నేతల బైఠాయింపు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 18 (ప్రభాత ఉదయం):**

ఇస్నాపూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నిక వేళ ఎక్స్ ఆఫిషియో సభ్యునిగా ఎంపి రఘునందన్ రావు ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల బిసి నేతలు ఆందోళన చేపట్టారు. బుధవారం మెదక్ హైదరాబాద్ హైవే పై ఎంపి రఘునందన్ రావు కు వ్యతిరేకంగా బిసి నేతలు నినాదాలు చేస్తూ, దిష్టి బొమ్మ దహనానికి ప్రయత్నం చేశారు. ఇస్నాపూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నిక సమయంలో బిసి మహిళ నీలం కవితకు వ్యతిరేకంగా ఎక్స్అఫిషియో సభ్యునిగా ఓటు వేయడం ద్వారా ఆయన బిసి నేతలను అణగదొక్కే ప్రయత్నం చేసారని వారు ఆరోపించారు. ఎంపి దిష్టి బొమ్మ దహనానికి చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు.



ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# అద్భుతంగా ఎన్డిఆర్ఎఫ్, మెడికల్, ఫైర్ మాక్ డ్రిల్

**వరదల సమయం లో జాగ్రత్త చర్యల పైన అవగహన**

**విపత్తుల సమయం లో ధైర్యం గా ఉండాలి**

**రక్షణ చర్యల పైన అవగాహన ముఖ్యం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**



అకాల వర్షాలు , విపత్కర పరిస్థితుల సమయం లో తీసుకోవలిసిన చర్యల పైన ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజల్లో విపత్తుల పట్ల అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యం తో. హైదరాబాద్‌కు చెందిన 10వ బెటాలియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (1ఎన్డిఆర్ఎఫ్ ) బృందం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్, సెకండ్ ఇన్‌చార్జ్ ఏఎస్పై రొడ్డా మద్దిలెట్టి బృందం లోని హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది.. అలాగే జిల్లా మెడికల్ కాలేజ్ బృందం, జిల్లా అగ్ని మాపాక శాఖ అధికారులు అకాల వర్షాల వల్ల వరదలు సంభవించినప్పుడు...ప్రజలు ఎలా అప్రమత్తం గా ఉండాలి, తక్షణమే ఎలా స్పందించి.. ఎలా బయట పడాలి అనే తదితర అంశాల పైన బుధవారం నెల్లూట్ల చెరువు వద్ద చక్కటి మాక్ డ్రిల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...కుండపోత గా వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా ధైర్యం గా ఉండాలన్నారు ముఖ్యం గా లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని... వరదల్లో చిక్కుకున్నప్పుడు ఎలా బయట పడాలో తెలుసుకునేందుకు ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం ఎంత గానో దోహదపడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో విపత్తు నివారణ లో భాగం గా ప్రాణ నష్టాలను నివారించడంలో చీణ=ఖీ, మెడికల్, ఫైర్ అధికారుల పాత్ర కీలకమన్నారు. అనంతరం 1ఎన్డిఆర్ఎఫ్ , మెడికల్ బృందం, వరదల్లో చిక్కుకున్న ప్రజలు ఎలా బయట పడాలి... ఈత వచ్చినవారు, అలాగే ఈత రాని వారు ఎలాంటి ట్రిక్స్ ని పాటించాలి.... ఎవరి ప్రాణాలకైనా ముప్పు వాటిల్లీతే వారిని ఎలా కాపాడాలి,


ఎన్డిఆర్ఎఫ్ విన్యాసాలు

తక్షణమే తీసుకోవలిసిన చర్యల పైన ప్రాక్టీకల్ గా చక్కగా వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ... ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి,గృహల్లో గ్యాస్ వాడకం పట్ల ఎలా జాగ్రత్త గా ఉండాలి అనే అంశాల మీద అగ్ని మపాక అధికారులు సవివరంగా తెలిపారు. ఈ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల చాలా అవగాహన కలిగిందని... ఇలాంటి కార్యక్రమాలు భయాలను తొలిగించి తక్షణమే తీసుకోవలిసిన చర్యలను సులభం గా అర్థం చేసుకునే అవకాశాన్ని కలిగిస్తాయని...అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డివో గోపిరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, లింఘాల ఘనపూర్ తహసీల్దార్, సిజెఐటి లో జరుగుతున్న ట్రైనింగ్ లో ఉన్న 5 మండలాల సర్పంచ్ లు(చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, జాఫర్గడ్, రఘునాథ్ పల్లి,లింఘాల ఘనపూర్ ) పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన
# గద్వాల జిల్లా విద్యార్థులు

**ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ సంతోష్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**

రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ప్రత్యేక అవసరాల గల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు.బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ ను కలిసిన కౌన్సిలర్ జ్యోతి

## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మూడో వార్డు సిపిఎం కౌన్సిలర్ బూడిది జ్యోతి గోపి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ ను ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మూడవ వార్డు నుంచి సిపిఎం కౌన్సిలర్ గా గెలుపొందిన బూడిద జ్యోతి గోపి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి కలెక్టర్, అదనపు కలెక్టర్ కు పలు విషయాలను దృష్టికి తీసుకు వచ్చారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం, సూర్యాపేట రోడ్డు, హైదరాబాదు రోడ్డు, బాలాజీ నగర్, జ్యోతి నగర్, జిఎంఆర్ కాలనీ, ఎల్లమ్మ గుడి టెంపుల్ ఏరియా, సెంట్ మేరీ స్కూల్ ఏరియా ప్రాంతాలు ఉన్నాయని, ఈప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ దోమలు, కోతుల సమస్య తీవ్రంగా ఉందని, కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉంటే గార్లకుంట అన్యాక్రాంతానికి గురై దట్టమైన పిచ్చి చెట్లు పొదలతో భయానకంగా ఉన్నదని ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే వరద నివారణ చర్యల కోసం చేపడుతున్న అండర్ గ్రౌండ్ పెద్ద డ్రైనేజీ మోరి పనులు వెంటనే పూర్తి చేసి, యుద్ధ ప్రాధికన చర్యలు చేపట్టాలని, వార్డు సమస్యను వారి దృష్టికి తీసుకుపోయారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో సహకారం అందించాలని .కలెక్టర్ అదనపు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారని బూడిద జ్యోతి తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, బూడిద ప్రశాంత్, సిపిఎం నాయకులు గుండె మల్లేష్, ఆదేపు రాశీమల్లయ్య, డివైఎఫ్ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పంతం సాయి, ప్రసాద్, మూడో వార్డు శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, ఎండి నజీమా, బూడిది రవీందర్, మలిపెల వాణి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం మామిడిలో
# చేపట్టాల్సిన చర్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**

మామిడి ప్రస్తుతం పిందెలు,పండ్లు కాసే దశలో ఉంది. ఈ సంవత్సరం రాత్రి ఉష్ణోగ్రత తక్కువగా ఉండటం, శీతాకాలం బాగా ఉండటం వల్ల మామిడిలో పూత విపరీతంగా ఉంది. అయితే, ఈ సంవత్సరం వాతావరణ వైవిధ్యం కారణంగా మామిడి పుష్పించే సమయంలో తామర పురుగుల ముట్టడి, దాడి పెరిగింది. అయితే, తామర పురుగుల దాడి మామిడిలో కాయలు ఏర్పడటాన్ని ప్రభావితం చేయదు. తామర పురుగులు లేత మామిడి పండ్ల కాయలకు నష్టం కలిగిస్తాయి. చెట్ల రద్దీ కారణంగా తక్కువ కాంతి, అంతరాయం ఉన్న మామిడి తోటలలో త్రిప్స్ ముట్టడి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల మామిడి తోటను మంచి కాంతి చొచ్చుకుపోవడానికి, తేమతో కూడిన పరిస్థితిని నివారించడానికి క్రమం తప్పకుండా కత్తిరించాలి. లేదంటే ఇది త్రిప్స్ ముట్టడికి అనుకూలంగా ఉంటుంది. ఈ పరిస్థితి సాధారణంగా 20 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న తోటలలో, ముఖ్యంగా మహబూబ్ నగర్ లోని ఇతర ప్రాంతాలలో కనిపిస్తుంది. ఈ సంవత్సరం నాగర్ కర్నూల్ , కొల్లాపూర్ ప్రాంతాలలో త్రిప్స్ ముట్టడి ఎక్కువగా ఉంది. దీనిని నియంత్రించడానికి, రైతులు మట్టిలో ప్యూపాను బహిర్గతం చేయడానికి అంతర సాగు చేయాలి. లీటరుకు డైనోట్‌ఫ్యూరాన్ ఏ 0.5 గ్రా , లీటరుకు 0.5 గ్రా ఎమామెక్టిన్ బెంజోయేట్ లేదా ఐసోసైక్లోసెరం ఏ 1.6 మి.లీ. పిచికారీ చేయాలని సిఫార్సు చేయబడింది. ఇంకా, మామిడిలో పూత, బూజు తెగులు ద్వారా ప్రభావితమవుతుంది. ఇది మామిడి పువ్వు రాలిపోయేలా చేస్తుంది. మామిడి పండ్ల ఏర్పడటాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. బూజు తెగులును నివారించడానికి, నియంత్రించడానికి లీటరుకు 2 మి.లీ. హెక్సాకోనజోల్ పిచికారీ చేయాలని సిఫార్సు చేయబడింది. మామిడి పుష్పించే కాలంలో రైతులు లీటరు నీటికి థియోమెథాక్సిమ్ 0.5 గ్రా పిచికారీ చేయాలని సిఫార్సు చేయబడింది. ఇంకా, మామిడి పువ్వు, పండ్లు రాలిపోవడాన్ని నివారించడానికి, మామిడి పండ్ల పరిమాణాన్ని పెంచడానికి, రైతులకు సిఫార్సును సూచించారు. 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 4-6 డ్రిప్పర్లతో డ్రిప్ వ్యవస్థ ద్వారా మామిడి తోటలకు నీటిపారుదల అందించాలి. సరైన తేమ కోసం ప్రతి మొక్కకు రోజుకు 2-3 గంటలు నీరు పెట్టాలి. డ్రిప్పర్ చెట్టు కాండం నుండి 1.5 మీటర్ల దూరంలో ఉండాలి. జూలై నెలలో ఎరువులు వేయని తోటలో సరైన పోషకాహారాన్ని నిర్వహించడానికి ప్రతి మొక్కకు ½ కిలోల యూరియా మరియు ½ కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. కాయలు రాలిపోకుండా ఉండటానికి, 20 రోజుల వ్యవధిలో లీటరుకు 0.25 మి.లీ. ప్లానోఫిక్స్‌ను రెండుసార్లు పిచికారీ చేయాలని సిఫార్సు చేయబడింది. మామిడి పండ్ల పరిమాణాన్ని పెంచడానికి, లీటరుకు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ మరియు లీటరు నీటికి 1.25 గ్రాముల బోరాన్ (20%) పిచికారీ చేయాలని సిఫార్సు చేయబడింది.

## కూరగాయ పంటలపై అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం సమావేశాలు

**ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో గల కూరగాయల పరిశోధన స్థానం వేదికగా కూరగాయలపై అఖిల భారత సమన్వయ పరిశోధన పథకం సమావేశాలు జరగనున్నట్లు ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కూరగాయ పంటలపై పరిశోధన చేస్తున్న సుమారు 300 మందికి పైగా శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొననున్నారు. అలాగే ప్రముఖ విత్తన సంస్థ నిపుణులు, భారత ప్రభుత్వ విత్తన ప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, వారణాసిలోని భారతీయ కూరగాయల పరిశోధన సంస్థ, బెంగళూరులోని భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ, ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, అలాగే రాష్ట్ర విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, నిపుణులు భారీగా హాజరవనన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో కూరగాయల్లో ఇప్పటికే అభివృద్ధి చేసి క్షేత్రస్థాయిలో పరీక్షించిన సూటి రకాలు, హైబ్రిడ్ రకాల పరిశీలన ఫలితాలు, విత్తన ఉత్పత్తిలో మేలైన పద్ధతుల వివరాలు, జనక రకాల సేకరణ, పరిశీలన, భద్రపరచడం, రకాల రూపకల్పనలో వాడకం అంశాలు, కూరగాయలపై ఆధునిక సాగు పరిశోధన అంశాలు, అలాగే చీడ పీడలు, అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను తట్టుకునే రకాల పరిశోధనలో నూతన ఆవిష్కరణ అంశాలు చర్చించనున్నారు. కార్యక్రమం చివరి రోజైనా 22వ తేదీన ప్రత్యేకించి కూరగాయ రైతులు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి ఏర్పాటు చేసి రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు కూరగాయల్లో నూతన పరిశోధన అంశాలు, వివరణ ఉన్నట్లు వర్సిటీ వీసీ డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కూరగాయలపై సమావేశానికి కావలసిన ఏర్పాట్లను వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. భగవాన్, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, కూరగాయల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ డి. అనిత కుమారి, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్, డాక్టర్ ప్రీతం గౌడ్, ప్రొఫెసర్ సైదయ్య, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు.

# కస్టమర్లకు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరింత మెరుగైన సేవలు



కస్టమర్ల కు బ్యాంకు సేవలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీవాత్సవ, ఖైరతాబాద్ బ్రాంచ్ ఏజీఎం రోజా రమణి


కస్టమర్లను సన్మానిస్తున్న అధికారులు

## జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 18(ప్రభాత ఉదయం)**

కస్టమర్లకు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరింత మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో మందుకు వెళ్తుందని బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ సూచించారు. బుధవారం ఖైరతాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో కస్టమర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ... బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉన్నవారికి జీవిత బీమా, ఆరోగ్య భీమా పథకాలను తక్కువ ప్రీమియంతో అమలు చేస్తుందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కస్టమర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎప్పటికప్పుడు బ్యాంకు యాజమాన్యం మార్పులు తీసుకువస్తుందన్నారు. విలువైన కస్టమర్లకు మరింత సేవలు విస్తృతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. బ్యాంకు లో ఖాతా ఉన్న ప్రతి కస్టమర్ ఎలాంటి ఇబ్బంది ఉన్న సంబంధిత బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్ హితేంద్ర ఎన్ శ్రీవాత్సవ, బ్రాంచ్ ఏజీఎం రోజా రమణి, అధికారులు రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608